# ఇదో ఓ సీతకథే

## అమంత్రా

గడియారం ఒక్కగంట మాత్రం కొట్టి "పదిన్నర అయిం దిస్మీ" అని చెప్పి రెస్టు తీసుకుంది. అప్పటివరకు రాజకీయ నాయకుడు ఉపన్యాసంచేసి వెళ్ళిపోయిన పందిరిలా నిర్జనంగా వున్న ఆ కోర్టు ఆవరణలోనికి నెమ్మది నెమ్మదిగా జనం రాసాగారు.

లేనివాళ్ళు సైకిళ్ళపైనా, రిక్షాలపైనా, కాస్త వున్నవాళ్ళు స్కూటర్లపైనా, మరి కొంచెం వున్నవాళ్ళు కార్లపైనా-పావుగంట గడిచేసరికి బెజవాడ ప్లాటుఫారంలా బిజీగా తయారయింది.

కోర్టు అనగానే కంపు కొట్టే సారా కేసులూ, ముతకమాటల మోటు సరసాల సానికేసులూ, బుంగమీసాల గళ్ళలుంగీ రౌడీల దొమ్మీకేసులూ, కత్తి కటార్ల పల్లెటూరి ఖూనీ కేసులూ, వాళ్ళ వెనకాల ఎర్రటోపీలూ, కాకీ యూనీఫారాలూ, ముద్దాయిల బేడీలూ, పోలీసు గార్డుల తుపాకుల జ్ఞాపకం వస్తాయి. దేశంలోని అవినీతి, అక్రమాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు, కిరాతకాలు గుర్తుకు వస్తాయి.

కానీ ఆ రోజు ఆ కోర్టు అందుకు భిన్నంగా వుంది. అది జడ్జికోర్టు. చిన్నకోర్టులలో పెద్దకోర్టు. ఆ రోజు వున్నవన్నీ సివిల్ దావాలే. అందుకే కాకీ డ్రస్సులూ, ఎర్రటోపీలూ, కత్తులూ, కటార్లు కన్పించటంలేదు. హుందాగా తెల్లటి ఫాంటును కప్పుకుంటున్న నల్లటి గౌనులోని వకీళ్ళూ, వారి వెనకా తలపాగాలు సర్దుకుంటూ నడుస్తూన్న ప్లీడరు, గుమస్తాలు-వాళ్ళిద్దరి కోసం అటూ ఇటూ పరుగెడుతున్న పార్టీలు.

కోర్టు హాల్లోకి జనం మూగుతున్నారు. కుర్చీలలో పేరుకుపోయిన దుమ్మును దులపనందుకు కోర్టు జవాన్లను తిట్టుకుంటూ, ప్లీడర్లే రుమాళ్ళతో దుమ్ము దులుపుకొని కూర్చుంటున్నారు. గుమస్తాలు రికార్డులను వారికెదురుగా బల్లమీద పరుస్తున్నారు.

బెంచి గుమస్తా బోల్డు చికాకు పడుతున్నాడు. "ఇవాళ శివరాత్రే" అనుకున్నాడు. శివాలయంలోకి వెడితే ఏందారుకుతుంది. బూడిదె మారేడు ఆకులూ. ఈసివిలు కోర్టు యింతే.

పాపం: మొన్నటి వరకు క్రిమినలు సెషనులో పని చేసేవాడు. బెయిలు-స్టే-అర్జంటు ఆర్డర్లూ ఒకటేమిటి చకచకా నోట్లు డ్రాయరు సొరుగులోకి దూరేవి. వెంకటేశ్వరస్వామి గుడిలో చక్కెర పొంగలి, పులిహోరలాగ. అందుకే విష్ణాలయంలోకి పోవాలన్నా, క్రిమినలు కోర్టులో పని చెయాలన్నా ఎంతో హుషారు. కానీ బూడిద శివాలయంలోకి వచ్చి పడ్డాడే. అందుకే చాలా చిరాగ్గా వున్నాడు.

ఇవేమీ పట్టించుకోనట్లు సీలింగ్ ఫాన్ 'బర్ బర్'మంటూ గాలికన్నా శబ్దంఎక్కువ చేస్తూ "నాకు రిటైర్‌మెంట్ ఎప్పుడో" అన్నట్టుగా తిరుగుతోంది. కైలాసగిరిలా ఎత్తుగా వున్న ప్లాట్‌ఫారంపై వున్న కుర్చీపై మూడుసింహాలు మెరుస్తున్నాయ్. నాలుగో సింహం కన్పించటంలేదు. కుర్చీకి వెనకాల వున్న గోడపై ఓ స్త్రీ కళ్ళకు గంతలు కట్టుకుని త్రాసు పట్టుకొని అర్ధనగ్నంగా కనిపిస్తోంది. ఆవిడ ధర్మదేవత. కానీ కోర్టులలో ధర్మం మచ్చుకైనా కన్పించదు, న్యాయం తప్ప. అది ఇంగ్లీషు వాడు మిగిల్చిపోయిన వారసత్వం. మనవి "లా" కోర్టులు. అంటే ధర్మం అక్కర్లేనివి.

పదకొండు గంటలు కొట్టింది కోర్టు గోడగడియారం. ఓ గావు కేక పెడుతూ ఎర్రటి టర్బన్, క్రాస్ బెల్టుతో బంట్రోతు ముందురాగా తల నెరిసిన జడ్జిగారు గౌనును సర్దుకుంటూ వెనకే వచ్చి ఆ కుర్చీలో కూర్చున్నారు. కోర్టుమొదలైంది.

అన్నీ దావాలూ, పిటిషన్లూ గుమస్తా చెబుతుంటే బిళ్ళబంట్రోతు పిలుస్తున్నాడు. ప్లీడర్లు రెడీ నాట్‌రెడీ చెపుతున్నారు. జడ్జీగారు మౌనంగా వ్రాసుకుంటూ వాయిదాలు వేస్తున్నారు. ఇరుపక్షాలూ రెడీగా వున్న కేసులు చాల తక్కువ. కేసులు పిలవడం అయ్యేసరికి జడ్జీగారి దగ్గర రెండు కేసులు, ముగ్గురు ప్లీడర్లూ, ఆరుగురు పార్టీలూ మిగిలారు. మొదటికేసు పిలిచారు. అది మనోవర్తి కేసు. భర్త త్రాగుడూ, వ్యభిచారం, జూదానికిఅలవాటుపడి భార్య ఆలనా, పాలనా చూడటం మానివేసాడు. అందుకని భరణం కావాలని భార్య కేసు పెట్టింది. ఆ రోజు భార్యసాక్ష్యంఅయింది. ఆమెకేభర్త అంటే అయిష్టం అని, పైగా ఆమె ప్రవర్తన అనుమానాస్పదం అనిఎదురప్లీడరు వేసిన ప్రశ్నలకి "కాదూ, కాదూ..." అంటూ తల వాల్చుకొని వెక్కుతూ సమాధానం చెప్పింది ఆ యిల్లాలు. మిగతా సాక్ష్యానికి కేసు వాయిదా పడింది.

రెండవ కేసు పిలిచారు జడ్జీగారి ఓ.పి. యిరవై ఆరూ బై ఎనభయిమూడు. ఇరవై ఏళ్ళు నిండీ నిండని ఓ అమ్మాయి, పాతికేళ్ళు దాటని ఓ అబ్బాయీ ఒకే ప్లీడరు గారి వెనక్కి వచ్చి నిల్చున్నారు. ఆ ప్లీడరు గారు గౌను సర్దుకుంటూ నిలబడ్డారు.

"యస్. యీ పిటీషను వివరాలు చెప్పండి." జడ్జిగారు ప్లీడరుగారిని అడిగారు.

"యువరానర్. నా క్లయింట్లు ఇద్దరు భార్యా భర్తలు. హిందూ వివాహం చట్ట ప్రకారం వారివివాహమయి ఏడాది దాటింది. వీరిద్దరివీ వేరు వేరు మనస్తత్వాలు, అభిరుచులూ-జీవితం అంటే ఏమిటో తెలియని పసి వయసులో క్షణికోద్రేకంలో వివాహం చేసుకున్నారు. జీవితం అంటే ప్రేమ ఒక్కటే కాదనీ, ఆ ఆకర్షణకు, ఆర్థిక స్తోమత్తు కావాలనే నిజం వారికి అర్థమయింది. ఇద్దరూ సామాజికంగానూ, ఆర్థికంగానూ, మానసికంగానూ ఇమడలేక పోయారు వారిద్దరూ ఇంకా కలసి వుండటం ఏ ఒక్కరికి శ్రేయస్కరం కాదు. ఇంక వారికి మిగిలింది స్నేహితులుగా విడిపోవటం. అందుకే యిద్దరూ యిష్టపూర్వకంగానూ ఒప్పందాలతోనూ విడిపోవాలనుకున్నారు. హిందూ వివాహ చట్టం అవ్ పందొమ్మిది వందల యాభై ఆరు సెక్షన్



పదమూడూ "బి" ప్రకారం విడాకులు యిప్పించవలసిందిగా కోరుతూ జాయింటుగా ఈ పిటీషను పెట్టుకున్నారు" ప్లీడరుగారు కేసుగురించి సంగ్రహంగా చెప్పారు.

జడ్జీగారు తల వంకించి దంపతు లిద్దరికేసి సాలోచనగా చూశారు. ఇద్దరూ జీవితంలోని తొలిగళలోని తొలి ఘట్టంలోనే వున్నారు. జీవితం అంటే వూహించటం తప్ప తెలుసుకోలేని పసివయస్సు వారిది. ఇటువంటి కేసులో తను చేసేందుకు ఏముంది? వారిద్దరిలో లాలూచీ గానీ, పై వారి వత్తిడిగానీ, ప్రేరణగానీ లేకుంటే వారికి విడాకులు యిచ్చి తీరాల్సిందేగా? వాళ్లిద్దరూ ఏకమయి సాక్ష్యం చెపితే తను కాదనడానికి అవకాశం ఏముంది? అయినా తన విధి తను నిర్వర్తించాలి.

"విచారణ, ఛాంబర్‌లో జరుపుకుందాం." జడ్జీగారు ప్లీడరుగారిని చూస్తూ అడిగాడు.

"అక్కర్లేదు సార్, కోర్టు హాల్లో యింకెవ్వరూ లేరు. ఇక్కడే విచారణ జరిపించండి" ప్లీడరుగారికి విచారణ, ఛాంబర్‌లో జరిపించటం యిష్టంలేకపోయింది. "సరే సాక్షిని పిలవండి" జడ్జీగారు ఆర్డరు వేశారు.

ఒకటవ పిటిషనరు అనే భర్తను సాక్షి బోనులోకి పిలిచారు. ప్రమాణం చేయించారు. ప్లీడరుగారు ప్రశ్నలు వేస్తున్నారు. సాక్షి సమాధానాలు చెపుతున్నాడు. సారాంశాన్ని జడ్జీగారు వ్రాసుకుంటున్నారు.

"నేనూ రెండవ పిటిషనరు ఇష్టపడి సుమారు సంవత్సరం క్రితం రిజిస్ట్రారువారి ఆఫీసులో వివాహం చేసుకున్నాం. రిజిస్ట్రారువారు యిచ్చిన సర్టిఫికెట్ ఎగ్జిబిట్

## కర్నూలు జిల్లా కవితల పోటీ

నంద్యాల సూరన సారస్వత సంఘం తరపున క్రోధన ఉగాది కవితల పోటీ నిర్వహిస్తున్నాము. రచన పద్య మైనా గేయమైనా ఒక అరఠావు పేజీ మించరాదు. ఎన్నికైన రచయితలచే ఉగాది రోజున స్వీయకవితాగానం ఏర్పాటు చేయబడును.

కవితలు పంపవలసిన అడ్రసు:

డి. సత్యనారాయణ, అధ్యక్షులు, సూరన సారస్వతసంఘం, మానేపల్లి-నంద్యాల-3, కర్నూలు జిల్లా 518503.

# సమాచారమ్

## నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు

శ్రీ కోదండ రామస్వామి కల్చరల్ అసోసియేషన్‌వారి ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు మార్చిలో జరుగుతాయి.

పూర్తి వివరాలకు, కన్వీనర్, ఎస్. కె. ఆర్. ఎస్. కల్చరల్ అసోసియేషన్, 3/12-ఏ, సి.బి.రోడ్, తాడిపత్రి, అనంతపురం జిల్లా.

## వారధి

ఇండియన్ మస్క్యులర్ డిస్ట్రొఫీ అసోసియేషన్ (ఐ. యం. డి. ఏ) మచిలీపట్నం వారు ప్రచురిస్తున్న ద్వై-మాస పత్రిక ఇది. ఎడిటర్ డాక్టర్ ఆర్. జనార్దనరావు. యం. డి. (మస్క్యులర్ డిస్ట్రొఫీ) వ్యాధిని గురించి సమాచారం అందిస్తూ, యం. డి. రోగులకు సేవలు చేస్తూ, వారికి కావలసిన సహాయ, సహకారాలను అందిస్తున్న ఐ.ఎం.డి.ఏ. సంస్థల వారు వెలువరిస్తున్న ఈ వారధి పత్రిక ఆంగ్లంలో "బ్రిడ్జి" గా కూడా వెలువడుతున్నది. కాపీలు ఉచితం. పూర్తి వివరాలకు

ఐ యం. డి. ఏ. 21-136, బచ్చుపేట, మచిలీపట్నం—521001.

ఎ.వన్. తర్వాత వారంరోజులు మాత్రమే కలసి కాపురం చేశాం. ఆ తర్వాత ఆమె పుట్టింటికి వెళ్ళొస్తానని వెళ్ళి మరలా నా వద్దకు రాలేదు. నేనే వెళ్ళి రమ్మనమని అడిగా. బ్రతిమిలాడా. అయినా వినలేదు. తనకూ నాకూ ఆలోచనలలోనూ, ఆశయాలలోనూ, ఆర్థికంగానూ సారూప్యం లేదంది. ఇంక నాతో కలసి వుండలేనంది. అదీ ఓ విధంగా నిజమే. నా మట్టుకు నేనూ అలానే భావిస్తున్నా. పైగా సెంటిమెంటల్‌గానూ, సైకలాజికల్‌గానూ ఆమెతో కలసి వుండాలని నాకూ అన్పించటంలేదు. ఇక యిద్దరం కలసివుండే అవకాశం ఏమాత్రం లేదు. విడిపోతేనే ఇక ఎవరి జీవితాలలో వారు సుఖంగా బ్రతక వచ్చు. అందుకే ఇద్దరి సమ్మతితో విడాకులు కోరుతున్నాం. ఇందులో మా లాలూచీగానీ, ఇంకొకరి ప్రోద్బలంకానీ లేదు" సాక్షి బోనుదిగాడు. ఎందుకో మనిషి కంఠం వణికింది, చివరి మాటలు చెపుతూంటే.

రెండవ పిటిషనరు, యిరవై ఏళ్ళ భార్య బోనులోకి వచ్చింది. సాక్షిగా. కన్పించని దేముని సాక్షిగా ప్రమాణం చేసింది. తను విడిపోవాలనుకున్న భర్తతో కలసి కట్టుగా, తు. చ. తప్పకుండా అతని లాగే సాక్ష్యం చెప్పింది. బోను దిగుతూ నోటిలో జేబు రుమాలు కుక్కుకుంది ఏడ్పుదిగమింగడానికి.

జడ్జిగారికి ఎందుకో ఈ సాక్ష్యం చాల అసహజంగా కన్పించింది. కాని సాక్షులు చెప్పిందే ఆయనకు వేదం. కాదనడానికి ఆయనకున్న ఆధారాలేమిటి? తనకువున్న సాక్ష్యాధారాలు, లేని అనుమానాలతో ఈ తీర్పు చెప్పలేడుగా?

ఎలా? నిజం తేలాలి! అందుకు మార్గం ఏమిటి? ముక్కుపచ్చలారని ముద్దు మొహాలతో వున్న ఓ పడుచు జంటను విడాకులిచ్చి విడగొట్టడమా?

జడ్జిగారు ఆలోచిస్తూ వెనక్కి జారగిలబడ్డారు. భార్యాభర్తలిద్దరూ ఒకరిపై ఒకరు జాలిచూపులు చూసుకుంటున్నారు. ఇద్దరిలోనూ ఏదో తపన, ఆర్ద్రత. మూగగా రోదిస్తున్నాయి. వారికళ్ళు, ప్లీడరుగారి కళ్ళు జడ్జిగారిమీద నిలిచాయ్. జడ్జిగారి చూపులు పైన తిరుగుతున్న ఫాన్‌పై వున్నాయ్.

నిముషాలు గడిచాయ్.

"ఆల్‌రైట్! లంచ్ తర్వాతచాంబర్‌లో కలుసుకుందాం" జడ్జిగారు నెమ్మదిగా చెప్పారు.

"యువరానర్ లంచి తర్వాత పక్క కోర్టులో నాకు కేసు వుంది. అది చూసుకొని నాలుగు గంటలకు వస్తా" నమ్రతగానూ, అర్థింపుగానూ అన్నారు ప్లీడరుగారు.

"ఓ.కే" జడ్జిగారు తల పంకించారు. లంచికి దిగారు జడ్జిగారు.

తర్వాత గడియారం గంటలు కొట్టింది. లంచ్ టైమ్‌దాటి చాలాసేపయిందనిచెపుతూ. కాని ప్లీడరుగారు ఇంకా రాలేదు. జడ్జిగారికి మెరుపులాంటి ఆలోచన తట్టింది. ప్లీడరు గారు లేకుండానే ఈ వ్యవహారం చూడాలి; కాస్తైనా నిజం బయట పడుతుంది. వెంటనే బెల్లుకొట్టి బిళ్ళ బంట్రోతును పిలిచారు. "యిందాకటి కుర్ర దంపతులని పిలువ్" ఆర్డరు వేశారు.

రెండు నిమిషాల్లో వాళ్ళు చాంబర్‌లోకి వచ్చారు.

"కూర్చోండి" కుర్చీలు చూపించారు.

ఇద్దరూ ఒద్దికగా కూర్చున్నారు. వాళ్ళలో ఏదో భయం: భీతి: ఇంక కొద్ది క్షణాల్లో వారు వేరై పోతారు. విడిపోతారు. అమెకు అతను పర పురుషుడు. అతనికి ఆమె పరస్త్రీ. 'ఆ క్షణాలు రాకూడదు' అన్నట్టుగా ఇద్దరూ ఒకరి దగ్గరగా ఒకరు ఒరుసుకొని కూర్చున్నారు.

జడ్జిగారు ఓరకంటితో చూస్తున్నారు. వాళ్ళు మాత్రం తలలు వంచుకొని ఒకరికేసి ఒకరు చూసుకుంటున్నారు.

"మీ రిద్దరూ ఇష్టపూర్వకంగా విడాకులు అడుగుతున్నట్లుగా నాకుఅన్పించటంలేదు. అందుకే మీరు దాఖలుచేసిన పిటిషను కొట్టి వేయాలనుకుంటున్నా. మీ రిద్దరూ కలసి వుండాలనే నేను కోరుకుంటున్నా. అదే నా ఆశ" జడ్జిగారు వాళ్ళకేసి చూశారు. వాళ్ళ రియాక్షన్ కోసం.

ఆ మాటలు వినగానే వాళ్ళ ఒళ్ళు జలదరించాయ్. భయంతో కంపించారు. ఒకరి చేతిలో యింకొకరి చేయి బిగుసుకుంది. ఆ అమ్మాయే నెమ్మదిగా నోరు విప్పింది.

"సార్. ఆ పని మాత్రం చేయకండి సార్-నేను భరించలేను. నా శ్యామ్ నా నుంచి దూరమవ్వాలిసార్.... లేకపోతే, లేకపోతే...." ఇంకా ఏదో చెప్పాలని చెప్పలేకపోయింది.

"ఏం? ఎందుచేత?" జడ్జిగారు చాలా సౌమ్యంగా అడిగారు. ఆమె కళ్ళు తుడుచుకొని నోరు విప్పింది. జడ్జిగారు కాగితం కలం తీసారు రాసుకోడానికి. వెంటనే ఆ అమ్మాయి ఖంగారుపడి, గాబరాగా అంది.

"సార్ నేను చెప్పబోయేది మీరు వినడానికే. రాసుకోడానికి కాదుసార్. కేసులో సాక్ష్యంగా మాత్రంకాదు సార్."

"సరే చెప్పు" పెన్నును స్టాండులో

పుంచి. కాగితంపై పేపర్ వెయిట్ వుంచారు జడ్జీగారు.

"అదికాదు సార్ నా శ్యామ్—నా శ్యామ్ నా నుంచి దూరం అవ్వాలిసార్ లేకపోతే అతను వుండడు సార్. బ్రతికి ఉండడుసార్" ఆ అమ్మాయి ఒక్కసారిగా భోరుమంది.

"వివరంగా చెప్పు అమ్మా. నేను మీ తండ్రిలాంటి వాడిని" జడ్జీగారి గొంతులో ఆర్ద్రత నిండింది.

"సార్! మీరు నా తండ్రి లాంటివారు కావద్దుసార్. మీరే అటువంటి వారయితే యిలా తాపత్రయపడరు సార్. సానుభూతి చూపించరుసార్. సార్ మీరు దేముడుసార్. అందుకే దేముడిలాంటి మిమ్మలను వేడుకుంటున్నా సార్. నా శ్యాముకు ప్రాణభిక్షపెట్టండిసార్. అతన్ని బ్రతకనివ్వండి సార్" ఆమె వెక్కి-వెక్కి ఏడుస్తోంది.

జడ్జీగారికి విషయం స్పష్టంగా తెలియకపోయినా. ఏదో సమస్య జటిలంగా వుందని అర్థమయింది.

"చెప్పు పాపా-నెమ్మదిగా చెప్పు-నేను మీ యిద్దరి క్షేమం కోరుతున్నా" ఆమె తలని వాత్సల్యంతో నిమిరారు. ఆమె భర్త నిర్లిప్తంగా వున్నాడు. ఆమె కళ్ళు తుడుచుకుంది.

"సార్. మా వాళ్ళు కోటీశ్వరులు. డబ్బుతోటే పుట్టారు. డబ్బుతోటే పెరిగారు. డబ్బే వాళ్ళకి జీవితం! కోట్లు గడించాలి. లక్షలు ఖర్చుపెట్టాలి. అటువంటి వాళ్ళకి నెలకి వెయ్యి రూపాయలు తెచ్చుకొనే నా శ్యామ్ ఓ మనిషిలా కనపడడు సార్. వాళ్ళకి నోట్లూ కోట్లూ తప్ప మమతలూ. ప్రేమలూ అర్థం కావుసార్. అనురాగం. ఆపేక్ష. ప్రేమా అర్థం కావు సార్. అక్కర్లేని చవకబారు వస్తువులు సార్- అటువంటి నా వాళ్ళు. నా శ్యామ్‌ని అల్లుడిగా ఎంత మాత్రం భరించలేరు సార్. అంత కంటే నన్ను విధవగానైనా చూడగలరు వాళ్ళు."ఆమె ఓ నిమిషం ఆగింది.

జడ్జీగారికి ఓ సస్పెన్సు స్టోరీ వింటున్నట్టుగా వుంది. మళ్ళీ ఆ అమ్మాయే మొదలుపెట్టింది.

"అందుకే సార్ ....: మమల్ని పిలిచి మా వాళ్ళు చెప్పారు. మేం విడాకులు పుచ్చుకోవాలని. లేకపోతే వాళ్ళేమీ చేయరు సార్. నా శ్యామ్‌కి ఏదన్నా లారీ ప్రమాదం జరగవచ్చు. సినిమా దగ్గర దొమ్మీలో కత్తిపోట్లో తగలవచ్చు. మత కల్లోలాల్లో ఆహూతి కావచ్చు. రైల్లోంచి కాలు జారి పడవచ్చు. మరే ప్రమాదంలోనైనా చనిపో

# సచిత్ర వారపత్రిక

## యాజమాన్యం, తదితర వివరాలు

# ఫారం IV

## [8 వ నిబంధన చూడండి]

| | | | |
|---|---|---|---|
| 1. | ప్రచురణ స్థలము | .... | ఆంధ్రా ప్రింటర్స్ లిమిటెడ్, విజయవాడ-10 |
| 2. | ఎంతకాలాని కొకసారి ప్రచురణ జరిగేది | .... | ప్రతి వారం |
| 3. | ముద్రాపకుని పేరు | .... | శ్రీ కె.ఎల్.ఎన్. ప్రసాద్ |
| | జాతీయత | .... | భారతీయుడు |
| | అడ్రస్ | .... | బందరు రోడు, విజయవాడ-10. |
| 4. | ప్రచురణకర్త పేరు | .... | పై విధంగానే |
| | జాతీయత | .... | ,, |
| | అడ్రస్ | .... | ,, |
| 5. | ఎడిటర్ పేరు | .... | శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ |
| | జాతీయత | .... | భారతీయుడు |
| | అడ్రస్ | .... | లబ్బీపేట, విజయవాడ-10. |

6. ఈ పత్రిక యజమానుల పేర్లు,అడ్రసులు మొత్తం పెట్టుబడిలో నూటికి ఒక వంతుకంటె ఎక్కువగా వాటాలున్న భాగస్వాములు లేక వాటాదారులు.

# షేర్ హోల్డర్స్:

(1) ది యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, నెం. 24, వైట్స్‌రోడ్, మద్రాసు-6000014.

(2) శ్రీ కె. మనోహర ప్రసాద్, నెం. 11. జనపథ్, న్యూఢిల్లీ-11

(3) శ్రీ కె. హరీష్‌చంద్రప్రసాద్. నెం. 11. జనపథ్, న్యూఢిల్లీ-11

(4) శ్రీ కె. మురళీ దామోదర్, రోడ్ నెం: 12. బంజారాహిల్స్, హైదరాబాద్-4.

(5) శ్రీ కె. రామక్రిష్ణప్రసాద్, నెం. 11, జనపథ్, న్యూఢిల్లీ-11.

(6) డాక్టర్ జయంతి ధర్మతేజ, హైదరాబాద్

(7) శ్రీమతి యం. రాధ, నెం. 11, జనపథ్, న్యూఢిల్లీ-11

(3) శ్రీమతి సి. శాంతి, రోడ్ నెం. 2. బంజారాహిల్స్, హైదరాబాద్

(9) శ్రీ కె. జగదీష్‌ప్రసాద్, బృందావన్ కాలనీ, విజయవాడ-10


(10) యూనిజాలీ ఇన్‌వెస్టమెంట్స్ కంపెనీ లిమిటెడ్, మేకర్ చాంబర్స్ V నారిమన్ పాయింట్, బొంబాయి.

నేను. (కె. ఎల్. ఎన్ ప్రసాద్) పైన పేర్కొన్న వివరములన్నీ నాకు తెలిసినంతవరకు నా సత్యమని ఇందుమూలముగా ప్రకటిస్తున్నాను.

(సం) కె. ఎల్. ఎన్. ప్రసాద్

తేది : 1-3-85. ప్రచురణకర్త సంతకం

# కలం స్నేహమా- నీకు జోహార్లు



ఎమ్. దుర్గాప్రసాద్

హల్లో మిస్,

ఇంతకు మించి సంబోధించడానికి సాహసించలేను- ఎందుకంటే ఇది ఇంట్రడ్యూసింగ్‌లెటర్ కాబట్టి. ఇక ఇక్కడ నేను, అక్కడ మీరు, ఈ లోకంలో ప్రజ అంతా క్షేమమని తలుద్దాం. ఫర్ ది టైమ్ బీయింగ్.

అనుకోకుండా వచ్చిన సైక్లోన్‌లా, అరవై ఎల్.బి.వ హాషర్‌లా, బోరు కాంపిటీషన్ ప్రైజ్ విన్నర్‌లా ఇతనెవరు అని కన్‌ఫ్యూజ్ అవుతున్నారా ?

ఇట్సాల్‌రైట్. ముందు చేతిలో మీరు చదువుతూ మూసివుంచిన "బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్" బుక్‌ని తలక్రింద పెట్టుకోండి. ఓ.కె. లెటజ్ ప్రొసీడ్.

నెనెవరోకాదు. మీవాడ్నే. ఐ మీన్ మీ జాతి వాడ్నే....

"మళ్ళీ ఇదేమిటి ప్రఖ్యాత డిటెక్టివ్‌లు సృష్టించే అర్థంలేని సస్పెన్స్‌లాగ అనుకుంటారా?"

మీ కన్నా ఆరేళ్ళ ముందు బాచ్‌కి చెందినవాణ్ణి నేను. నేను ఫస్టియర్ చదివేప్పుడు "అమరావతి" హాస్టల్‌లో నంబరు గురుతేదు. పోర్టికో ఎదురుగా ఉన్న రూమ్‌లో ఉండేవాణ్ణి. సెకండ్ ఇయర్ రైట్‌సైడ్‌వింగ్ బార్బర్ రూమ్ ప్రక్క ఆ ప్రక్క ఎస్ ఆ రూమ్‌లో ఉండేవాణ్ణి. థర్డియర్ ఫోర్తియర్ ఆప్రక్కకు కొద్దిగా పదండి. తల పైకెత్తండి. ఎగ్జాల్టీ అప్ స్టెయిర్. ఆ రూమ్‌లో ఉండేవాణ్ణి. వెంటిలేషన్ బాగుంటుంది కదూ. ఎదురుగాకాలేజీ మీద టవర్‌క్లాక్ టైమ్ తెలుపుతూ కాలేజీని గుర్తు చేసేది. ఫైనల్ ఇయర్ అజంతా హాస్టల్‌కు మారాను. పోర్టికో లెఫ్ట్ సైడ్ సెకండ్ రూమ్- ఆ, అదే. ఎదురుగా కాలేజీ వర్క్ షాప్.

ఎ బిట్ బోర్. అటు ప్రక్క ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ లాబ్‌లు.ఆ ప్రక్క కొత్తగా కట్టిన ఫిజిక్స్, కెమెస్ట్రిలాబ్స్.. ఇవతలివైపు మెకానికల్‌లాబ్, హైడ్రాలిక్స్ లాబ్, ఫ్లూయిడ్ మెకానిక్స్ లాబ్ ఉంటాయి కదూ.ముందు కాంటీన్, ఆముందు కాలేజీ. అంతా హడావిడి కాని కాలేజీ అంటి పెట్టుకొన్నట్లుండేది హాస్టల్.

ఉపోద్ఘాతం ఆపి అసలు విషయాని కొద్దాము. మరో పని చేయలి. రేపు ఎర్లీ మోణింగ్ లేవండిఎగ్ షాంపుతో తలంటి, బ్రేక్‌ఫాస్టు కొట్టి తరువాత మీకున్న చీరలో ఆ సన్న డిజైన్ స్నఫ్ కలర్ శారీ మాచింగ్ బ్లౌజ్‌తో డ్రస్ చేసుకోండి. ముఖాన క్రీమ్ మాసేజ్‌చేసి అదే మాచింగ్ కలర్ బొట్టు కను బొమ్మల మధ్య పెట్టండి. వెండి చెవి కమ్మల సెట్ తగిలించండి.

ఫాంటాస్టిక్, లవ్లీగా వున్నారు.

ఓ వర్క్‌షాపు ఉంది కాని యూనిఫామ్ వేసుకోవాలని బాధపడ్తున్నారా? ధైర్యం చేసి ఎగ్జాట్టి కాలేజీ ఆఫీస్ క్లర్క్ దగ్గరకు పరిగెత్తండి. అతను. అదే - బ్లాక్‌చాప్, షోడాబుడ్డి కళ్ళద్దాలు, గారపళ్ళ మధ్యన కిళ్ళీతో పండిన ఎర్రని నాలుకతో పలుకరిస్తే "ఏందప్పా" అంటాడు చూశారా, ఎస్- అతని దగ్గర మాబ్యాచ్ స్టూడెంట్సు లిస్ట్ చూడండి. తిరగేయండి అక్కడ ఆగండి- అతనే.

....వి. కిరణ్; బి. టెక్ (ఎలక్ట్రికల్)
జె.టి.యు. కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్,
అనంతపూర్
....నేను

ప్రస్తుతం హెవీ ఎలక్ట్రికల్స్‌లో పని చేస్తున్నాను. ఇఫ్ యూ డోంట్ మైండ్.... విల్ యూ మైండ్"

"ఐ థింక్" ....నో

కాబట్టి మీరు మీ ఫొటోతోపాటు మీ అభిప్రాయాన్ని నా సెల్ఫ్ అడ్రస్‌కవర్లో పంపుతున్నారు. అదే మన కలం స్నేహానికి నాంది. ఉంటా . రిమైన్

—కిరణ్

* * *

ఆ వారం చివరలో వచ్చిన నా అడ్రసు కవరు చింపాను.

"సారీ నేను మాధవిని కాదు అయామ్ మాధవ్, బి.టెక్ (సివిల్), థర్డియర్" అని రిప్లయి చదివిన నేను అవాక్కయ్యాను

* * *

---

వచ్చు. సాక్ష్యాధారాలు లేని నికృష్ట చావు చావచ్చు. అంతేసార్, అంతే. అందుకే నా శ్యామ్‌ని దక్కించుకోవాలంటే విడాకులు కావాలిసార్. విడాకులుకావాలి" మళ్ళా ఓ నిమిషం ఆగి కళ్ళుతుడుచుకుంది.

"మీరైనా శ్యామ్‌కి ప్రాణభిక్షపెట్టండి సార్, నా మాంగల్యం నిలపండి సార్."

ఏడ్చుకుంటూ మేజాపై తలవాల్చింది.

భర్తకు విడాకులిచ్చి మాంగల్యం నిలుపుకోవాలనుకునే ఓ చిత్రమైనకేసు ఏరోజుల్లో, ఏ పురాణాల్లో,ఏ కథల్లో విన్నాం, ఇలాంటి పతివ్రతాకథని!"అశ్లీలం.అనాగరికతలోనిండిపోయింది యీ "నవనాగరికలోకం" అనే వాళ్ళు యీ సంఘటల వింటే ఏమవుతారు? ఏం సమాధానాం చెబుతారు?

మనిషి సామాజిక మనుగడకు చేసిన చట్టాలని ఎంత నీచానికి వాడుకుంటున్నారు!!

కళ్ళులేని ధర్మదేవత, నోరులేని ప్రజల గోడు కనగలదా? తను ఏం చేయాలి ??

ఏం చేయాలన్నా సాక్ష్యం కావాలిగా! కాని నిజాన్ని బయటపెట్టే సాక్ష్యం ఎవరిస్తారు? న్యాయం పీకనొక్కి అధర్మం గొంతెత్తితే ఎవరు మాత్రం ఏం చేయగలరు.

జడ్జిగారు, కళ్ళకి గంతలు కట్టుకొని న్యాయాన్ని గుడ్డిగా తూస్తున్న ధర్మదేవత కేసి నిర్వికారంగా చూస్తూ వుండిపోయారు.